తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

సోమవారం 20 జనవరి 2025 | పేజీలు : 08



Follow :




ఒకప్పుడు ఐటీ అంటే బెంగళూరు మాత్రమే గుర్తొచ్చేది. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. ఐటీ అంటే హైదరాబాద్ అనేలా అనేక సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. మరికొన్ని సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. తాజాగా.. మరో సంస్థ నగరంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బృందంతో కీలక ఒప్పందం చేసుకుంది. నగరంలో కొత్త ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు క్యాపిటల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది.

# హైదరాబాద్‌కు క్యాపిటల్ ల్యాండ్

## రూ.450 కోట్లతో కొత్త ఐటీపార్క్

- సంస్థ ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం
- ఎంవోయూ అడుగుల మేర ఐటీ పార్క్ ఏర్పాటు
- సింగపూర్ పర్యటనలో సీఎం బిజిబిజీ
- సాంకేతిక పారిశ్రామిక అభివృద్ధిలో ఇదొక మైలురాయి
- క్యాపిటల్ల్యాండ్ గ్రూప్ పెట్టుబడి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నం : సీఎం రేవంత్ రెడ్డి

**వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూకుడు**

హైదరాబాద్‌లో ఈ ఏడాది అందుబాటులోకి తెచ్చే విధంగా 25 మెగా వాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ రెండో దశ నిర్మాణాన్ని ఈ ఏడాది ప్రారంభించి 2028కి పూర్తి చేసేలా ప్రణాళిక చేస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రగతి శీల విధానాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూసుకెళ్తోందని క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులు తెలిపారు. బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం ఒక మైలురాయి కానుందని వివరించారు.

**హైదరాబాద్, జనవరి 19 (జనం సాక్షి) :** సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మరో కీలక ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడులతో అత్యాధునిక ఐటీ పార్క్ నిర్మాణానికి ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ క్యాపిటల్యాండ్ ముందుకొచ్చింది. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రపంచస్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటైన క్యాపిటల్యాండ్ కంపెనీ హైదరాబాద్ లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్కు అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు,

మిగితా 4లో



# పిలుస్తున్న... ప్రమాదం

- నడిరోడ్డుపై సీసీ కెమెరాలు బిగించిన ఇనుప స్తంభం
- ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా..?
- గ్రామ ప్రజలు, వాహనదారులు ఆవేదన

**కుల్కచర్ల, జనవరి 19 (జనం సాక్షి):** మండల కేంద్రంలో బ్యాంకు నుండి పెట్రోల్ బంక్ వరకు అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు విస్తరణ పనులు ఇటీవల చేపట్టారు. అయితే ఈ మార్గంలో చిన్న గేట్ చౌరస్తా వద్ద సీసీ కెమెరాలు బిగించిన ఓ ఇనుప స్తంభాన్ని అలాగే పెట్టి రోడ్డు విస్తరణ పనులు కొనసాగిస్తున్నారు. అయితే అదే రోడ్డు గుండా వాహనాల రాకపోకలు నిత్యం జరుగుతున్నాయి. కానీ ఇనుప స్తంభాన్ని తీసే నాధుడే లేక పోవడంతో వాహనాలు చోదకులను ప్రమాదం పిలుస్తుందని గ్రామ ప్రజలు, వాహనదారులు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే సీసీ కెమెరాలు ఉన్న స్తంభాన్ని వేరే చోట ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామ ప్రజలు, వాహనదారులు వేడుకుంటున్నారు.

# ఫీర్జాదిగూడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



4

# బేకిరీలపైన టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

- ప్రజల ప్రాణాలకు కలిగించే కల్తీక ఆహార పదార్థాలను అమ్మితే కఠిన చర్యలు
- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



మిగితా మెయిన్‌లో

# పేదలమనే మాపై ఈ వివక్షనా?

## గతంలో సీఎం నివాసం ఉన్న బస్తీలోనే సమస్యలు

- సమస్యలు పరిష్కరించక పోతే తిరగబడతాం
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్



**ఖైరతాబాద్, జనవరి 19 (జనం సాక్షి) :** తాము కట్టే టాక్స్‌లతో, తాము ఇచ్చే ఓటుతో అధికారంలో కొనసాగుతున్న నాయకులు, ప్రభుత్వాలు పేదోళ్ల స్థావరాలనే ఏకైక కారణంతో అనేక సమస్యలు ఉన్న ఖైరతాబాద్ నియోజక వర్గంలోని హిమాయత్ నగర్ డివిజన్ దత్తనగర్ బస్తీని నిర్లక్ష్యం చేయ డం దారుణమని బస్తీ వాసులు ముక్తకంఠంతో ని నాదించారు. అవసరమైతే రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజెప్పడానికి సైతం వెనుకాడమని తేల్చి చెప్పారు. బిసి రాజ్యాధికార సమితి హైదరాబాద్ నగరంలో వరుసగా నిర్వహిస్తున్న బస్తీబాట కార్యక్రమంలో భాగంగా 91వ డివిజన్ పరిధిలోని దత్త నగర్ లో బస్తీబాట నిర్వహించారు. ఈ సమా వేశానికి విచ్చేసిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ బస్తీ అంతా కలియతిరిగి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. బస్తీలోనే డ్రైనేజీ సమస్యను, మూసి నాలా నుండి బస్తీలోకి మురుగునీరు ప్రవహిస్తున్న విషయాన్ని, వీధి లైట్ల సమస్యను, శిథిలావస్థలో ఉన్న ఎల్లమ్మ గుడి సమస్యను, నీల్ల చేతిపంపు రావటం లేదని, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందటం లేదని ఆధారు, రేషను కార్డు లను సరైన పేపర్లు లేవని అర్హులైన వారికి కూడా అందటం లేదని స్థానికులు సమస్యలను దాసు సురేశ్ కు తెలియజేశారు. తదనంతరం స్థానిక డిప్యూటీ కమిషనర్ కి బస్తిబాటలో భాగంగా ఫోన్ చేసి సమస్యలను దాసు సురేష్ వివరించారు. ఒకప్పుడు ముఖ్యమంత్రి స్వయంగా నివసించిన దత్తనగర్‌పై అధికారులు నిర్లక్ష్యం వహించడం తగద న్నారు. అట్టడుగు బలహీన వర్గాలు నివసిస్తున్నారనే నెపంతో నిర్లక్ష్యం కొనసాగించటం

మిగితా 4లో

# ప్రమాదకరంగా మూల మలుపులు..జర పైలం

సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం





4

# రైతు భరోసా, రేషన్ కార్డ్ సర్వేను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లింగ్య నాయక్

# యువత భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి

**చిలుక మధుసూదన్ రెడ్డి**

**అబ్దుల్లాపూర్మెట్, (జనం సాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని అనాజ్‌పూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన "అనాజ్‌పూర్ ప్రీమియర్ లీగ్– ఐ పీ ఎల్– 10" క్రికెట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. యువత విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని, క్రీడలు, విద్యలో ముందుండాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ప్రథమ బహుమతిని గెలుచుకున్న" టి ఎన్ జి" టీమ్ కు, ద్వితీయ బహుమతి గెలుచుకున్న "ఓం సాయిరాం" టీమ్ కు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వహణలో తాటిపల్లి విష్ణు గౌడ్, ఎర్కలి బాలకృష్ణ గౌడ్, కండేగాని మహేందర్,



కండేగాని చంద్రబాబు, యెర్పుల భాను, గుర్జని మురళీ గౌడ్, యెర్పుల సమయ్య, కె వెంకట్ రెడ్డి, ఉప్పుల సురేష్ మరియు ఇతర స్పాన్సర్ల సహకారం విశేషమైంది. నిర్వాహకులైన మహేష్, హరికృష్ణ, సురేష్, సోనూ, సన్నీ, నరేష్ తో పాటు గ్రామ పెద్దలు, క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో క్రీడా సంస్కృతిని పెంపొందించడంతో పాటు యువతలో స్ఫూర్తి నింపింది.

# అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు జారీ

- రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియ పరిశీలించిన అదనపు కలెక్టర్

**బొంరాస్ పేట, జనవరి 19 (జనం సాక్షి):** మండల పరిధిలోని రేగడిమైలారం గ్రామంలో గతంలో ఆహార భద్రత కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను ఆదివారం అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం అందజేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందుతాయన్నారు.రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఇప్పటివరకు దరఖాస్తులను సమర్పించలేకపోయినా వారు గ్రామ సభలో దరఖాస్తులను సమర్పించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అదనపు



కలెక్టర్ వెంట ఆర్ఐ శిరీష, రికార్డ్ అసిస్టెంట్ వెంకట్ రాములు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఉన్నారు.

## యశోద కాలనీ కామన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్



**హయత్ నగర్, జనవరి 19 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ లోని యశోద ఎంక్లేవ్ కాలనీ వాసులు నూతనంగా నిర్మిం చుకున్న కాలనీ కామన్ ప్రారంభోత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ యశోద ఎంక్లేవ్ కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా నా సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు కృష్ణ జ్యోతి, సభ్యులు సిద్ధి వినాయక, శంక రా చారి, బురహం, మదర్, ప్రభాకర్ రెడ్డి, జయశ్రీ, ఫర్జానా, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్, జనవరి 19 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కొత్వాల్ గూడా మల్లన్న స్వామి ఆల యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం లో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలు ఐక్యత, ప్రజల సంస్కృతి పరిరక్షణకు కేంద్రాలుగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, కౌన్సిలర్ వెంకటేష్ ముదిరాజ్, అయిల్ కుమార్, సంజయ్ యాదవ్, మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు నిరటి రాజు, మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచి రమేష్ యాదవ్, నగేష్ యాదవ్, నందు, జంగయ్య యాదవ్, సిద్దేశ్వర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే పత్రిక జనంసాక్షి

### జనంసాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే పత్రిక జనంసాక్షి తెలుగు దినపత్రిక అని బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం బొడంపహాడ్ గ్రామంలో ఆయన జనంసాక్షి దినపత్రిక నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బర్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ జనంసాక్షి పత్రిక అన్ని రంగాల్లో ముందుండి ప్రజల సమస్యలను వెలికి తీయడంతో పాటు రాజకీయ పార్టీల సర్వేలలో నిజానిజాలు బయట పెట్టేది జనంసాక్షి పత్రికనే అని అన్నారు. 2023 జరిగిన అసెంబ్లీ ఎన్నికల సర్వేలో జనంసాక్షి చేసిన సర్వే ఆదారంగానే ఫలితాలు వచ్చాయని అన్నారు.రాబోయే రోజుల్లో జనంసాక్షి దినపత్రికకు మరింత పేరు ప్రఖ్యాతలు దక్కుతాయని అన్నారు. సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక తదితర అన్ని వర్గాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తిచూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం పాటుపడతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జర్నలిస్టులు ముందు ఉంటారని అన్నారు.అలాగే అవినీతి అక్రమాలపై కథనాలను, నిజాలను నిర్భయంగా రాస్తూ అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తరని, పత్రికలు అంటే ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభమని అని వర్ణించారు.ఈ కార్యక్రమం లో రిపోర్టర్ కోట చంద్రశేఖర్,బిసి నాయకులు రమేష్ యాదవ్,కావలి రవి యాదవ్,ప్రవీణ్ యాదవ్, సురేష్, పవన్, వెంకటేష్, శ్రీకాంత్, అక్రమ్ ఖాన్, భానురెడ్డి, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# ఈ నెల 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి





- వికారాబాద్, పూడూర్ దుద్యాల మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 19 (జనం సాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం పరిశీలించారు. వికారాబాద్ మండలం,పూడూర్ మండలం, పూడూర్, ధన్నారం గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థా యి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు... అర్హత కలిగిన అందరికి రేషన్ కార్డు ఇవ్వబడుతుంది. 21 నుండి నిర్వహించే గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రజా పాలన ఆన్లైన్ లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

# నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేస్తా





## షాద్ నగర్‌ను అభివృద్ధి పథంలో నిలబెడతాను

**నందిగామ జనవరి 19 (జనంసాక్షి) :** చిన్నతనం నుండి ఎన్నో కష్టనష్టాలను చవిచూశానని పేదోళ్ల బాధలేంటో తనకు తెలుసని షాద్నగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నిలబెడతాను అని నామీద ఎన్నో ఆశలు పెట్టుకొని నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు. నాకు ఆస్తులొద్దు.. పాస్తులొద్దు సేవకుడిగా పనిచేసి షాద్నగర్ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలోని విక్టరీ ప్లే గ్రౌండ్లో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ఆర్థిక సహాయంతో ఎన్ పి ఎల్ -8 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, మానకసిక ఉపశమనం కోసం, సంపూర్ణ ఆరోగ్యం కోసం, క్రీడలు,ధ్యానం ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. యువత చెడు మార్గాలను విడనాడి మంచి దారిలో పయాణించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. నందిగామలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ను ఆయన అభినందించారు. తన జీవితం ప్రజా సేవకే అంకితమని, ప్రతి ఒక్కరు ప్రగతికి సహకరిస్తే చరిత్రలో ఎవరు చేయలేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ వీర్లపల్లి శంకర్**

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి కితాబిచ్చారు. గెలిచిన ఏడాదిలోనే రూ.700 కోట్లు షాద్నగర్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు ఖర్చు చేయడం గర్వకారణం అన్నారు. కొంతమంది మూర్ఖులు, అల్పసంతోషకులు అభివృద్ధి లేదని ఎద్దేవా చేస్తూ మాట్లాడడం మూర్ఖత్వం అన్నారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలిచి సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితునిగా పేరు గడించిన శంకర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా కావడం ప్రజలు చేసుకున్న పుణ్యంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మామిడి శ్యామసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, జిల్లెల్ల రాంరెడ్డి, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగనర్సింలు, హరినాథ్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, దేపల్లి కుమార్ గౌడ్, పాండురంగారెడ్డి, జెనిగే జగన్,కావలికృష్ణ, ఙనేశ్వర్, పాతులావత్ శ్రీను నాయక్, రూప్ సింగ్, సి.మల్లేష్, సీతారాం, చించేటి కృష్ణ గౌడ్, బి జంగయ్య గౌడ్, వెంకటాచారి, నవపేట్ రవీందర్ గౌడ్, బొమ్మగల నర్సింలు, పిట్టల రాములు, మనోజ్ రెడ్డి , మహిపాల్ రెడ్డి,శివగల్ల సుమన్, అంతయ్యా, తడకల జంగయ్య, ప్రవీణ్ రెడ్డి, విక్రం రెడ్డి,జాంగారి రాములు, పాల్గొన్నారు.



## నందిగామ మండల కేంద్రంలో హైటెక్ బస్టాండ్ నిర్మిస్తాం

### ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపేలా చర్యలు చేపడతాం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ జనవరి 19 (జనం సాక్షి) నందిగామ మండల కేంద్రంలో అన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని అదేవిధంగా నందిగామలో హైటెక్ బస్టాండ్ ను అత్యాధునిక హంగులతో నిర్మిస్తామని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఆదివారం నందిగామ మండల కేంద్రానికి ఎన్ పి ఎల్ -8 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి వచ్చిన ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకుడు బి లింగం గౌడ్, స్థానికుల కోరిక మేరకు బస్టాండ్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. ఈ విషయమై స్థానిక ఎమ్మార్వో రాజేష్‌తో మాట్లాడారు. త్వరలోనే సర్వే నిర్వహించి బస్టాండ్ నిర్మాణం చేపడతామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్,జిల్లెల్ల రామ్ రెడ్డి,కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు జంగ నర్సింలు,కావాలి కృష్ణ,పిట్టల రాములు,బి జంగయ్య గౌడ్,తుమ్మల నరసింహులు యాదవ్,మనోజ్ రెడ్డిలు ఉన్నారు.

## టీయూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనంసాక్షి):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆదివారం గండిపేటలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోనే కాకుండా సామాజికస్పృహ తో అనేక కార్యక్రమాలు చేస్తూ ఉండడం అభినందనీయమని అన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, విష్ణువర్ధన్, భరత్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శంకర్‌పల్లి, డిసెంబర్ 19(జనంసాక్షి)**

19 సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు.రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం దోబీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఆనందంగా గడిపారు.19 సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలిబుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ19 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్



**తాండూరు జనవరి 19 (జనంసాక్షి) :** అమ్మవారి ఆశీస్సులతో సర్వం సభిక్షంగా ఉండాలని మున్సిపల్ చైర్పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ పేర్కొన్నారు. ఆదివారం తాండూర్ పట్టణం గుమస్తా నగర్‌లో కొలువురిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో జాతర ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలు పటిస్తూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు నిరంతరం ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాంకాల రాఘవేందర్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై కంకర పరిచారు.. బీటీ రోడ్డు వేయండి మహాప్రభో

### రోడ్డుపై దుమ్ము, ధూళితో వాహనదారులకు తప్పని ఇబ్బందులు



**బొంరాస్ పేట,జనవరి 19 (జనం సాక్షి):** మండల పరిధిలోని హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి తుంకిమెట్ల గ్రామం నుండి హకీంపేట్ వరకు నాలుగు వరసలు రోడ్డు విస్తరణ చేసేందుకు పనులు గత నెల రోజుల క్రితం ముమ్మరంగా కొనసాగి డీలా పడ్డాయి. సదరు కాంట్రాక్టర్ తుంకిమెట్ల నుండి నాందార్ పూర్ గ్రామం వరకు కంకర పరిచి బీటీ రోడ్డు వేయకపోవడంతో పెద్దపెద్ద వాహనాలు వెళ్లడంతో దుమ్ము దులితో ద్విచక్ర వాహనదారులు బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము ధూళి ఒక్కసారిగా రోడ్డంతా విస్తరించడంతో ముందు వెళ్లే వాహనాలు కనిపించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు.దుమ్ము ,దూళి రాకుండా అరికట్టేందుకు నిరంతరము వాటర్ ట్యాంకు ద్వారా నీళ్లు పట్టకపోవడం సమస్యగా మారిందని ఇప్పటికైనా పై అధికారులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు పనులు పూర్తి చేసి సజావుగా ప్రయాణాలు సాగేటట్లు చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

## శ్రీ పద్మావతి కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవం



**హయత్ నగర్, జనవరి 19 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్లోని శ్రీ పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా నిర్మించిన కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పాలకవర్గ సభ్యులు అమర్ నాథ్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, కొండా చంద్రశేఖర్, యాదగిరి రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి వార్డు సభలు

### నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి

**కీసర, జనవరి 19(జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాగారం మున్సిపాలిటీ పరిధి లోని తేది 21.01.2025 నుండి 24.01.2025 వరకు 20 వార్డుల్లో ప్రతి రోజు 6 వార్డుల చొప్పున రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల గురించి వార్డు సభలు నిర్వహిస్తూన్నమని కమిషనర్ భాస్కర్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వార్డు ప్రజలు ఈ వార్డు సభల ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హైదరాబాద్‌కు క్యాపిటల్ ల్యాండ్

ఉన్నతాధికారుల బృందం క్యాపిటల్యాండ్ ప్రతినిధులతో జరిపిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది. ఈ చర్చల్లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు. క్యాపిటల్యాండ్ నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. క్యాపిటల్యాండ్ గ్రూపు చేపట్టే కొత్త ఐటీ పార్క్ హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్ను అందుకునేలా అన్ని సౌకర్యాలను క్యాపిటల్యాండ్ నిర్మించే ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని క్యాపిటల్యాండ్ సీఈఓ గౌరీ శంకర్ నాగభూషణం తెలిపారు. క్యాపిటల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో ఇంటర్నేషనల్ టెక్ పార్క్, అవాన్స్ హైదరాబాద్, సైబర్పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాదిలో అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది. సీఎం రేవంత్ రెడ్డి బృందం సింగపూర్ పర్యటన ప్రధాన వ్యాపార సంస్థలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ సభ్యులతో వన్ - ఆన్-వన్ ప్రత్యేక సమావేశాలతో ముగిసింది. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అధికారుల కలిసి సింగపూర్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి..పలు కంపెనీల ప్రతినిధుతులతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వివిధ విధానాలు, అవకాశాల పై వివరణాత్మక చర్చలు జరిపారు. ఇండియన్ ఓషన్ గ్రూప్ వ్యవస్థాపకుడు, సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, డీబీఎస్ టెలికాం గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, చైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్తోన్ సింగపూర్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్హార్డ్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్ తో సీఎం రేవంత్ రెడ్డి బృందం భేటీ అయ్యింది.

# ప్రజా ఆరోగ్యానికి రక్షిత మంచినీరు





- కుప్పగండ్ల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ నిర్మించిన ఉచిత నీటి శుద్ధి కేంద్రం
- ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**తలకొండపల్లి(వెల్దండ)జనవరి 19(జనంసాక్షి):** ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించేందుకు ఐక్యత పౌండేషన్ ద్వారా నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి రక్షిత మంచినీరును అందిస్తున్నామని ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవెందర్ రెడ్డి,కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూలమాల శాలువాతో సత్కరించారు.గ్రామ ప్రజలు గత కొన్ని రోజులుగా తీవ్ర త్రాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని స్పందించిన తన సొంత నిధులతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా దాదాపు రూ.3లక్షలతో నిర్మాణం పూర్తిచేసిన,మినరల్ వాటర్ ప్లాంట్,ను గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..కుప్పగండ్ల గ్రామంలో పర్యటించడం ఆనందంగా ఉందని,గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.త్రాగు నీరు అనేది ప్రజల ఆరోగ్యాన్ని సంబంధించిన విషయం అని,అలాంటిది మనం త్రాగే నీరు సురక్షితంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు.ప్రజల ఎవ్వరు కూడా త్రాగునీటి సమస్యలతో ఇబ్బందులు పదొద్దని ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని,ఇంకా ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవలు భవిష్యత్తులో కూడా ఇంకా పెద్ద ఎత్తున అందిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక నాయకులు మాట్లాడుతూ,కుప్పగండ్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి15 రోజులలో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి మా సమస్యను తీర్చిన సుంకిరెడ్డి,కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి,యువ నాయకులు మొక్తాల రమేష్,దామోదర్ రెడ్డి,చెన్నయ్య గౌడ్, శ్రీను, సాగర్, రమేష్ యాదవ్,కుమ్మరి రమేష్, ప్రభాకర్, శివరాజ్ గౌడ్,రమేష్ గౌడ్, శ్రీధర్, గోరటి, జంగయ్య, గణేష్, కృష్ణ,బాలరాజు,మురళీ యాదవ్, మత్స్యకార సొసైటీ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోకమంతన్ 2024 సక్సెస్ మీట్ అవార్డుని అందుకున్న న్యూ మాస్టర్ మైండ్ స్కూల్



**దౌల్తాబాద్ (జనం సాక్షి)** దౌలతాబాద్ మండలంలోని గోకఫసల్ వాద్ గ్రామంలో ఉన్నటు వంటి న్యూ మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, గురుకులాల్లో ఎక్కువ సీట్లు సాధించినందుకు, భారత సంస్కృతిక కల్చరల్ ప్రోగ్రామ్ చేసేటందుకు గాను మరియు తక్కువ కాలంలోనే విద్యార్థులకు మంచి బోధన అందించడం వల్ల లోకమంతం 2024 సక్సెస్ మీట్ అవార్డుని లోకమంతన్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ చేతుల మీదుగా హైదరాబాదులోని స్టాండ్లీ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగినటువంటి వేడుకల్లో న్యూ మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ రాజ అరుణ్ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో న్యూ మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సతీష్ ముదిరాజ్ పాల్గొనారు.

## ఎమ్మార్పీఎస్ సన్నాక సమావేశ బయలుదేరిన చౌడపూర్ మండల నాయకులు



**చౌడాపూర్, మండలం జనవరి19 (జనం సాక్షి) :** ఈరోజు చౌడపూర్ మండల కేంద్రం నుండి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరుతూ.లక్ష డబ్బులు వేల గొంతులు బహిరంగ సభను విజయవంతం చేయడానికి పరిగి నియోజకవర్గం లో ఎస్ గార్డెన్ లో సన్నగా కార్యక్రమానికి బయలుదేరిన చౌడాపూర్ మండల ఎంఆర్పీఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు. చెన్నయ్య, మండల ప్రధాన కార్య దర్శి కుమార్ సలహాదారుడు మొగులయ్య. శ్రీను, వెంకటయ్య, మాసయ్య, శివకుమార్, ప్రభు,మహేష్, జంగయ్య, నరసింహులు, యాదయ్య, తిరుపతయ్య, వెంకటేష్, భరత్. శేఖర్, శివ,ప్రభాకర్, గిరి, చందు,ప్రశాంత్,పాల్గొనడం జరిగింది.

## పేదలమనే మాపై ఈ వివక్షనా?

సరైనది కాదని దాసు సురేష్ అన్నారు. ప్రజలు అధికారులకు సమస్యలు తెలియజేస్తేనే స్పందించడం కాకుండా ముందస్తుగా ప్రతి బస్తీలో అధికారులతో సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేయాలని, పేరుకుపోతున్న సమస్యలను పరిష్కరించాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు. సమస్యలన్నీ సత్వరమే పరిష్కారం చేస్తామని డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్ హామీ ఇచ్చారు. హైదరాబాదులోని అన్ని జోన్లు, సర్కిల్, డివిజన్లో బస్తీబాటను నిర్వహిస్తూ బస్తీ వాసుల సమస్యలు పరిష్కరిస్తూనే ఉంటామని, పేద ప్రజలు తమ సమస్యలను బాగ్ లింగంపల్లిలో బీసీ రాజ్యాధికార సమితి కార్యాలయానికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు పద్మావతి, భారత మురళీధర్, ప్యారసాని దుర్గేష్, మాడబోయిన రాధిక, తాళ్ల భాగ్యలక్ష్మి, గోషికే స్వప్న, అచ్చ నాగమణి బబ్లు మరియు బస్తూ వాసులు అశ్విన్, డి.రఘు, రాజు, చింటూ, రవి పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మూల మలుపులు..జర పైలం

### సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం

**బొంరాస్ పేట, జనవరి 19 (జనం సాక్షి):** దుద్యాల మండల పరిధిలోని హకీంపేట్,లగచర్ల, ఈర్లపల్లి గ్రామాల శివారులో మూలమలుపులు ప్రమాద సూచికలుగా మారాయి. ఆర్ అండ్ బి అధికారులు ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఏపుగా ముళ్ళ పొదలు చెట్లు పెరిగి ఎటువైపు ప్రమాదం సంభవిస్తుందో అర్థం కాని పరిస్థితులు తలెత్తుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల దగ్గర అధికారులు ఇప్పటికైనా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ముళ్ళపొదలు పిచ్చి మొక్కలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

## అసంపూర్తి భవనాలు పూర్తయ్యేనా..

### అసంపూర్తిగా ఆగిపోయిన మేడిచెట్టు తండా గ్రామపంచాయతీ భవనం



**బొంరాస్ పేట, జనవరి 19 (జనం సాక్షి):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన గ్రామపంచాయతీ భవనాలు, పల్లె దవాఖాన భవనాలు అసంపూర్తిగా పనులు ఆగిపోవడంతో భవనాల నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కోస్గి రోడ్డుకు వెళ్లే దారిలో మేడిచెట్టుతండా గ్రామపంచాయతీ భవనం స్లాబు వేసి అసంపూర్తిగా మిగిలిపోయింది. పలు నూతన గ్రామపంచాయతీల్లో సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో గ్రామపంచాయతీ పాలన కొనసాగుతుంది.

## రైతు భరోసా, రేషన్ కార్డ్ సర్వేను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లింగ్య నాయక్

**కొడంగల్, జనవరి19 (జనం సాక్షి):** రైతు భరోసా సర్వే,రేషన్ కార్డు సర్వేను తప్పులు లేకుండా చేపట్టాలని అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ సూచించారు.కొడంగల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న రైతు భరోసా, రేషన్ కార్డు సర్వేను ఆదివారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్,ఏఈఓ రాజు, రెవెన్యూ సిబ్బంది గోపాల్ పాల్గొన్నారు.

## ఫీర్జాదిగూడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**బోడుప్పల్-జనంసాక్షి :** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ లోని పలు డివిజన్ లు 20,24,26 వార్డ్ లలో రూ. 2కోట్ల 80 లక్షల నిధులతో సిసి రోడ్లు మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం కార్యక్రమాలు మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్,మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి మా ప్రాధాన్యత. డ్రైనేజీ, సిసి రోడ్లు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదల ద్వారా ప్రజలకు మంచి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం" అని తెలిపారు.మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించుకొని, ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధుల సహకారంతో నగరపాలక సంస్థ అభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్డి,పిర్జాదిగూడ డి.ఈ సాయినాథ్ గౌడ్,పలు డివిజన్ల కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు,మహిళ నాయకురాలు,డివిజన్ల సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు...

## మల్లన్న దేవాలయ వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే , కార్పొరేటర్లు



**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుమ్ నగర్ లో వెలసిన శ్రీ మల్లన్న దేవాలయ వార్షికోత్సవానికి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీకాంత్, వేణు యాదవ్, బ్రహ్మానంద చారి, మనోజ్, ఆలయ కమిటీ సభ్యులు సుజిత్ కుమార్, రాజు, రాము, భాస్కర్, శేఖర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చెయ్యండి





### కష్ట జీవుల పార్టీ సిపిఎం - పగడాల యాదయ్య

**హయత్ నగర్, జనవరి 19 (జనం సాక్షి) :**
సీపీఎం ఎల్బీ నగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులతో జనరల్ బాడీ సమావేశం నందనవనం లోని ఇంద్ర చెన్నారెడ్డి కమిటీ హాల్ లో ఎండి కమర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 4 వ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి, సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. కష్టజీవుల కు అండ దండగా ఉండే పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. ఈ భహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని వారు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, 6 గ్యారెంటీలు హామీ ఇచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్రం, ప్రజాస్వామ్యం అమలులో బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నదని వారు విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు.
ఈ మహాసభలలో రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థి, యువజనులు, సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని వారు చెప్పారు. ఇల్లు, రేషన్ కార్డు లేని ప్రజలందరి కోసం భూ పోరాటం చేయడానికి ప్రజలందరూ ఈ ప్రాంతంలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహా సభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, విజయరాఘవన్, తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సర్కిల్ కమిటీ సభ్యులు మంథని యాదయ్య, గడ్డం రవీందర్, దుర్గారావు, కాశయ్య, పి రామస్వామి, పంది లక్ష్మయ్య, రాధమ్మ, లింగమ్మ, సాలమ్మ, అంజమ్మ, ప్రేమలత, ఎల్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## పిఓడబ్ల్యు ఐక్యతా సభ పోస్టర్ ఆవిష్కరణ

**హయత్ నగర్, జనవరి 19 (జనం సాక్షి)**
వనస్థలిపురం ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా పిఓడబ్ల్యు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు జి అనసూయ ఐక్యతా సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ ఈనెల 24న మంచిర్యాల పట్టణంలో సుచిత్ర ఫంక్షన్ హాల్‌లో ఐక్యతా సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు ప్రేమలత, అఖిల, శారద, లక్ష్మమ్మ, చంద్రమ్మ, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి కార్పొరేటర్




**హయత్ నగర్, జనవరి 19 (జనం సాక్షి) :** డివిజన్ లోని భాగ్యలత, బీడీఎల్ కాలనీలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా ఓ భవనములో చర్చి కార్యకలాపా లతో పాటు, డీజే శబ్దాలతో ప్రార్ధనలు చేపట్టడం సరైంది కాదని ఆదివారం కాలనీవాసులు సదరు చర్చి వద్దకు వెళ్లి వాగ్వాదానికి దిగారని సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అక్కడికి చేరుకొని కాలనీ వాసులతో, చర్చి నిర్వాహక్కులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో నూతనంగా నిర్మాణాలు చేపట్టే ప్రతి ఒక్కరు ప్రభుత్వా నిబంధనల ప్రకారమే తమ ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, చర్చి నిర్వాహకులు కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ అనుమతుల ప్రకారంమే నడుచుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇలా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపట్టి, చర్చి కార్యకలాపాలు నిర్వహిస్తుంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి, సభ్యులు రవీందర్ రెడ్డి, బాబు, శంకర్ రెడ్డి, నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి, బాల సైదులు, లక్ష్మీ నరసింహ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మనోధైర్యం

### అధైర్య పడకండి అండగా ఉండి ఆదుకుంటా : ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు జనవరి 19 (జనం సాక్షి) :** వేర్వేరు సంఘటనలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఆర్బిఓఎల్ సీఈవో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం తాండూర్ పట్టణం లోని పాత తాండూర్ కి చెందిన ఎల్లప్ప ముదిరాజ్,బషీరాబాద్ మండలం పర్వత్ పల్లి మాజీ సర్పంచ్ నర్సిములు గౌడ్ మృతి చెందారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆర్బిఓఎల్ సీఈవో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మృతుల కుటుంబాలకు చేరుకొని విచారం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శ్రీనివాస్ రెడ్డి వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**బోడుప్పల్, జనంసాక్షి :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ మణికంఠ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో సుమారు 40 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గం, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ , బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. కాలనీవాసులు ప్రభాకర్ రెడ్డి, సంతోష్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కొండల్ యాదవ్, బ్రమ్మా చారీ, రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటేష్, యాదగిరి రెడ్డి మరియు 40 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త , సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఏ ఆఫీసులో వాహనాల వేలం



**తుర్కయంజాల్ జనవరి 19 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం ఆర్టీవో పరిధిలో వివిధ కారణాల చేత సీజ్ చేసిన వాహనాలకు ఆదివారం వేలం నిర్వహించారు. ఇబ్రహీం పట్నం ఆర్టీవో సుభాష్‌చంద్రారెడ్డి పర్యవేక్షణ లో మన్నెగూడలోని ఆర్టీఏ ఆఫీసులో వేలం కార్యక్రమం నిర్వహించారు. 178 వాహ నాలను వేలంలో విక్రయించడం ద్వారా రూ.55,065,00 వసూలు అయినట్లు ఆర్టీవో సుభాష్ చంద్రారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్‌రావు, ఎంవీఐలు శ్రీనివాసరెడ్డి, సుశీల్‌రెడ్డి, మున్ని, ఏఎంవీఐ అనూష, కానిస్టేబుళ్లు ధనుంజయ, జగన్, లక్ష్మణ్, హోంగార్డులు రేణయ్య, బాలకృష్ణ, శ్రీనివాస్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**బోడుప్పల్, జనంసాక్షి :**
శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ మార్కండేయ సేవా సంఘం వారికి కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, దుర్గమ్మ, భూక్య సుమన్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, గురల వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

## యూనిటీ క్రికెట్ టోర్నమెంట్‌లో బాజీగర్ టీం గెలుపు

**బషీరాబాద్,జనవరి 19 (జనం సాక్షి)**
బషీరాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో తాండూర్ సిటిజన్ జట్టు బాజీగర్ టీంలు పోటాపోటీతో క్రికెట్ ఆటను కొనసాగించారు. చివరగా బాజీగర్ గెలుపు విన్నర్ గా గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,ఎస్.ఐ శంకర్,బన్సీలాల్ నాయక్,రవి ప్రసాద్,రియాజ్ బాండ్,నరేష్ రాథోడ్,నరేష్ ,శ్రీకాంత్,రాము, ముక్తార్,జగదీష్,ఇషాక్ ,శైబాజ్,రఘు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**శామీర్ పేట (జనం సాక్షి) :** పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏ ఈ రాఘవేంద్ర రావు ఓ ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. సోమవారం మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి విద్యుత్ సబ్స్టేషన్లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా ఉషార్ పల్లి, బండకాడిపల్లి, ఉద్దమర్రి, పౌల్ట్రీ ఫారమ్స్, అద్రాస్ పల్లి, యెల్లగూడా, కేశవాపూర్, వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు. ఈ విషయం విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

# కరుణించి కాపాడు కట్టమైసమ్మ తల్లి

- భక్తిశ్రద్ధలతో మహిళలు అమ్మవారికి బోనాలు
- మొక్కులు తీర్చుకున్న పట్టణ ప్రజలు
- 26 వార్డు కౌన్సిలర్ మాంకాల రాఘవేందర్



**తాండూరు జనవరి 19(జనంసాక్షి) :** పట్టణ ప్రజలను కరుణించి కాపాడుకోట మైసమ్మ తల్లి అంటూ 26 వార్డు కౌన్సిలర్ మాంకాల రాఘవేందర్ వేడుకున్నారు.ఆదివారం పట్టణం లోని 26 వార్డు గుమస్తానగర్ లో కొలువుదీరిన శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంగా అమ్మవారి పల్లకి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 26వ వార్డు కౌన్సిలర్ మాంకాల రాఘవేందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోత్సవాలు పటిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలు వార్డు ప్రజలతో పాటు పట్టణ ప్రజలపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించాలని పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు కాలనీ ప్రజలు కృషి చేయాలి : డిప్యూటీ కమిషనర్ జగన్




**కాప్రా, జనవరి 20 (జనం సాక్షి) :** పరిసరాలు పరిశుభ్రతకు కాలనీ ప్రజలు కృషి చేయాలని జి.హెచ్.ఎం.సి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం కాప్రా డివిజన్ డివిజన్ సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ ,లేక్ వ్యూ కాలనీ, మాధవపురి, భాస్కర రావు నగర్ కాలనీ అసోసియేషన్ కు సంబంధించిన కాలనీల అసోసియేషన్ సభ్యులు సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ సాయిబాబా మందిరము ప్రాంగణంలో కాప్రా సర్కిల్ వారు ఏర్పాటుచేసిన ఆర్ ఆర్ ఆర్ సెంటర్ల ఉపయోగాలను రెడ్యూస్, రియూస్ ,రీసైకిల్ కు సంబంధించిన విషయాలపై జి.హెచ్.ఎం.సి హెల్త్ అండ్ శానిటేషన్ విభాగము నుండి సుదర్శన్ సానిటరీ సూపర్వైజర్ మరియు ఎస్ ఎఫ్ ఏ లు సంజీవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన ఇళ్లలో నిరుపయోగంలో ఉన్న వస్తువులను సైనిక్ పరి చౌ రస్తా మున్సిపల్ మోడల్ మార్కెట్ బిల్డింగ్ యందు ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ సెంటర్ కు నిరుపయోగమైన వస్తువులను అందజేయవలసిందిగా అట్టి వస్తువులను ఆర్ ఆర్ ఆర్ సెంటర్ నుండి అవసరం ఉన్నవారు తీసుకు అలా సేకరించిన వస్తువులు ఉపయోగం ఉన్నవారు వినియోగించుకోవడానికి తీసుకోవచ్చని తెలియజేశారు . అనంతరం కాప్రా సర్కిల్ వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనముతో మెటీరియల్ కలెక్షన్ చేయడం జరిగింది. పర్యావరణాన్ని పరిసరాల పరిశుభ్రత ను కూడా కాపాడుకోవచ్చని త్రిబుల్ ఆర్ కార్యక్రమంపై వారు సానుకూలంగా స్పందిస్తున్నామని తెలియజేశారు. సూచనలు ఇస్తూ ఇంటింటి చెత్త సేకరణ చేసే స్వచ్ఛ ఆటోల వారు తడి చెత్తను పొడి చెత్తను వారంలో నిర్ణీత వారంలో తడి పొడి చెత్తను నిర్ణీత వారంలో సేకరించడం వలన మంచి ఫలితాలు పొందడమే కాకుండా జిహెచ్ఎంసి కి డబ్బులు కూడా ఆదా అవుతాయని పార్కులలో తడి చెత్తను కంపోస్ట్ ఎరువుల తయారీకి ముందుకు వస్తామని తెలియజేశారు . శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రతివారు తమ ఇంటి నుండి వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తను స్వచ్ఛ ఆటో వారికి ఇవ్వాలని మరియు వారి సేవలకు నెలవారి డబ్బులు కూడా చెల్లించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైనిక్ పురి ఏరియా నుండి మనోజ్ఞ రెడ్డి మీనా రవీంద్రన్ సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ నుండి సిఎస్ చంద్రశేఖర్ మాధవపురి నుండి జ్యోతి రాజరాజేశ్వరి కాలనీ నుండి శ్రీనివాస్ డిఎల్ఆర్ ఎంక్లేవ్ నుండి డాక్టర్ రూప పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**శామీర్ పేట (జనంసాక్షి) :** కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) మేడ్చల్ జిల్లా నూతన క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం మండల కేంద్రం శామీర్ పేటలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వూషగౌని వెంకట నరసయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వూషగౌని వెంకట నరసయ్య మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న కల్లు గీత కార్మికులందరికీ కాటమయ్య సేఫ్టీ కిట్టులు అందించాలన్నారు. వృత్తిలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మిక కుటుంబాలకు, ప్రమాదంలో గాయాలైన కార్మికులకు బీసీ కార్పొరేషన్ నుంచి ఇవ్వవలసిన ఆర్థిక సాయం వెంటనే ఇవ్వాలని కోరారు. బీసీ కార్పొరేషన్ నుంచి ఫండ్ కేటాయించి తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు స్థాపించాలన్నారు. గౌడ కులానికి చెందిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు. అదేవిధంగా వీటి సాధనకై నేడు 20న జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంలో నిర్వహించే నిరసనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దొంతి ఆంజనేయులు గౌడ్, శామీర్ పేట సొసైటీ ఉపాధ్యక్షుడు యాష్కి సాయి గౌడ్, డైరెక్టర్లు తూముకుంట శేఖర్ గౌడ్,బండి వెంకటేష్ గౌడ్, దేశం పవన్ గౌడ్, బత్తిని వెంకటేష్ గౌడ్, ఆప్కారి నరేష్ గౌడ్, గుల్యాగారి చంద్రశేఖర్ గౌడ్, గడ్డమీది మల్లేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# సైన్స్ పట్ల విద్యార్థుల ఆసక్తి అభినందనీయం

### పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ



**శేరిలింగంపల్లి, జనవరి 19 (జనంసాక్షి) :** ఏ రంగంలోనైనా రాణించాలన్నా అందుకు సంబంధించిన పూర్తి అవగాహన, శాస్త్రీయ పరిజ్ఞానం ఎంతైనా అవసరమని, ప్రాథమిక దశలో సైన్స్ సబ్జెక్టుతోనే విజ్ఞాన రంగంలో ఓనమాలను దిద్దుకోవడానికి ఆస్కారం లభిస్తుందని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ పేర్కొన్నారు. ఈ మేరకు అమెజాన్ సహకారంతో క్వెస్ట్ అలయన్స్ నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొని తమ పాఠశాల విద్యార్థులు అద్భుత నైపుణ్య ప్రదర్శనతో చేపట్టిన ప్రాజెక్ట్ జాతీయస్థాయికి ఎంపిక కావడం ఎంతో హర్షణీయమన్నారు. విద్యార్థులు తమ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాజెక్టు గైడ్ అయిన శ్రీకాంత్ శిక్షణ మరియు పర్యవేక్షణలో గొప్పగా రాణించి 'కీప్ సెక్యూరిటీ అలారం' అనే సైన్స్ ప్రాజెక్టును రూపొందించి ఆహూతుల ముందు ప్రదర్శించగా అందరి మన్ననలు పొందుతూ అది జాతీయ స్థాయికి ఎంపిక కావడం గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు. ఈనెల 21వ తేదీన ఢిల్లీలో జరగబోయే పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు సత్తాను చాటనున్నారని, అక్కడ కూడా ఘన విజయం సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను సగర్వంగా చాటాల్సిన అవసరం ఉందని హెచ్ఎం శైలజ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్వాహకులైన రాగిణి, కీర్తన, దుర్గాప్రసాద్ తదితర విద్యార్థులు, గైడ్ శ్రీకాంత్ ను ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఔత్సాహికులు, సామాజికవేత్తలు ప్రభుత్వ పాఠశాలలను మరింతగా ప్రోత్సహిస్తే మట్టిలోని మాణిక్యాలు బహిర్గతమై వారి సృజనాత్మకత ద్వారా అద్భుతాలను సృష్టించడం పెద్ద కష్టమేమీ కాదని హెచ్ఎం భరోసాను వ్యక్తం చేశారు.

## ధారూర్‌లో మైసమ్మ జాతర ఉత్సవాలు



**ధారూర్ జనవరి 19(జనం సాక్షి):** ధారూర్ మండల కేంద్రంలో మైసమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మహిళలు బోనాలతో అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ ఉత్సవాలు అలకించడానికి పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. శివ సత్తులు , పోతురాజుల నృత్యాలతో అలరించడం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతి, యువకులు, ఆయా పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల

# సమావేశం విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్



**కొడంగల్ జనవరి 18 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో 21వ తేదిన మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 4 మండలలు కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్ పెట్, దుద్యాల మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంను విజయవంతం చేయగలరని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్ పేర్కొన్నారు.వేల గొంతులు లక్షల డబ్బుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ అమలును కోరుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరగబోతున్న ప్రపంచంలోనే అతిపెద్ద సాంస్కృతిక కార్యక్రమమైన వేలు గొంతులు - లక్ష డప్పుల మహాప్రదర్శన విజయవంతం చేయడానికి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి డప్పు జబ్బకు వేసుకొని పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు యు.రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, డివిఎంసి నెంబర్ కే.దస్తప్ప, అంబేద్కర్ వాది దాము మాదిగ, గజ్జల ప్రవీణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, యన్.మల్కప్ప మాదిగ ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఆర్.అంజి మాదిగ ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారులు మైలారం శ్రీనివాస్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మధు నియోజకవర్గ అధ్యక్షులు, చిన్నయ్య,లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అమ్మవారి జాతర ఉత్సవాలు





## మహిళలు బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు

**తాండూరు జనవరి 19(జనంసాక్షి) :** మండల పరిధిలోని కోట బాస్ పల్లి గ్రామంలో సిరిగిరి పెట్ సాయి రెడ్డి మైసమ్మ విగ్రహ దాత, గ్రామ పెద్దలు సిరిగిరిపేట వీరేందర్ రెడ్డి, సిటీ కేబుల్ ఎండి నరసింహారెడ్డి (బాబన్న,) మండల వైస్ చైర్మన్ స్వరూప వెంకట్రాంరెడ్డి మాజీ సర్పంచ్ నాగార్జున ఆధ్వర్యంలో గ్రామ దేవత మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనతో పాటు జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి బోనాలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిపించి పాడి పంటలు పుష్కలంగా పండి రైతుల కుటుంబాలలో సంతోషం నింపాలని అమ్మవారిని వేడుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలను సంతోషంగా జీవించేలా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌటిక రాజశేఖర్ రెడ్డి, పి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, పి రమేష్ ,అయినెల్లి చిన్న మాధవరెడ్డి, వివి రెడ్డి, నాగప్ప టీచర్, గ్రామ పెద్దలు యువకులు, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుంది

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్ ఉన్నారు. మంచాల మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేస్తాం అని ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులైన ప్రతి పెద కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయటానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట నేర వేర్చటానికి సిద్ధంగా ఉన్నా రని అన్నారు. కావాలని కొన్ని రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బదలాం చేయటానికి ఏ ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు కావు,గతంలో ఉన్న రేషన్ కార్డులే వివిధ కారణాలతో తొలగిస్తారనీ ముఖ్యంగా నాలుగు చక్రాల వాహనాలు ఉన్న వారి కుటుంబాల రేషన్ కార్డులు తొలగిస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ అలాంటి ప్రచారాలు నమ్మి ప్రజలు ఆందోళ చంద వద్దు అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు అవుతాయి అన్నారు.

# నార్సింగ్ లో కన్నుల పండువగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం





- ముఖ్య అతిథులుగా హాజరైన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జనవరి 19 (జనం సాక్షి) :** నార్సింగి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయ నిర్మాణ, నిర్వహణ ధర్మకర్త, గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి కళ్యాణోత్సవం మాజీ సర్పంచ్ క్యాతం ప్రసన్న అశోక్ యాదవ్ దంపతులు పాల్గొని అంగరంగ వైభవంగా జరిపించారు. శనివారం గంగ తెప్పతో ప్రారంభమై ఆదివారం ఉదయం నుంచే గోపూజ, పుణ్యాహవచనం, గణపతి పూజ, అగ్ని గుండాలు, సౌదమ్మ బోనాలు, మల్లన్న స్వామి ఒగ్గు కథ తో పూర్తయింది. ఈ ఈ దైవకార్యానికి ఆలయ ధర్మకర్త క్యాతం అశోక్ యాదవ్ ప్రత్యేక ఆహ్వానంతో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నంలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ నిజాం కాలం నుంచి వెలసిన మల్లన్న స్వామి దేవాలయంను ఆధునికరించి బోనాల జాతరను ఏర్పాటు చేయడం తో నార్సింగి గ్రామమే కాకుండా చుట్టుపక్కల గ్రామల నుండి, హైదరాబాద్ శివారు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటూ స్వామి వారి కృపకు పాత్రులు అవుతున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, వైస్ చైర్మన్ క్యాతం దశరథ్ యాదవ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నాయకులు వినోద్ కుమార్, కైరం కొండ రాము, వేణు గౌడ్ జల్లి మహేష్, కొల్లూరు మహేందర్, మనోజ్ కుమార్, మహేందర్ గౌడ్, మైలారం శ్రీనివాస్, సి.బిక్షపతి యాదవ్, జుర్కి రాజేందర్, పొన్న శ్రీనివాస్, శివరాజ్ ఎం. నగేష్, బ్రహ్మచారి బుచ్చిరెడ్డి, కృష్ణ గౌడ్, చెన్నయ్య, శేఖర్ అప్ప పాల్గొన్నారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ

## తహశీల్దార్ వై.వెంకటేశం,ఎంపిడిఓ విజయ్ కుమార్



**బషీరాబాద్,జనవరి 19 (జనం సాక్షి) :** బషీరాబాద్ మండల పరిధిలోని ఆదివారం రోజున అల్లాపూర్ (బి),మాసన్ పల్లి గ్రామాల లో తహశీల్దార్ వై.వెంకటేశం, ఎంపిడిఓ విజయ్ కుమార్ ప్రతి ఇంటింటా రేషన్ కార్డుల సర్వే పకడ్బందీగా చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ గతంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఈనెల 26 తారీకున కొత్త రేషన్ కార్డు జారీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ దమ్మాయిగూడ మునిసిపల్ అధ్యక్షురాలిగా జూపల్లి శోభారాణి



**కీసర , జనవరి 19(జనం సాక్షి):** మహిళా కాంగ్రెస్ దమ్మాయిగూడ అధ్యక్షురాలిగా జూపల్లి శోభారాణి రెండవసారి నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జూపల్లి శోభారాణి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో మహిళ కమిటీల బలోపేతానికి తోడ్పడుతానని అన్నారు.

# శాంతి భద్రతలను కాపాడుకుందాం



**సైదాబాద్, జనవరి 19 (జనం సాక్షి):** నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సీఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో పనిచేస్తున్న 573 మంది ఏఆర్ కానిస్టేబుళ్లను శాంతి భద్రతల విభాగంతో పాటు ఇతర విభాగాలకు అటాచ్ చేస్తూ నగర సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. లా అండ్ ఆర్డర్‌కు 284, ట్రాఫిక్ 225, మిగతా వాళ్లను ఎస్‌బీ, టాస్క్‌ఫోర్స్, హెచ్‌న్యూ, సైబర్‌క్రైమ్ విభాగాలకు అటాచ్ చేశారు. ఇందులో 223 మంది మహిళలు, 350 మంది పురుషులు ఉన్నారు. ఈ మేరకు ఆదివారం కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏఆర్ కానిస్టేబుళ్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ వీసీ ఆనంద్ మాట్లాడుతూ శాంతి భద్రతల విభాగంతో పాటు ఇతర విభాగాలను మరింత మెరుగు పరచడంలో భాగంగా సివిల్ కానిస్టేబుళ్లకు అదనంగా ఏఆర్ కానిస్టేబుళ్లను ఆయా విభాగాలకు అటాచ్ చేస్తున్నట్లు తెలిపారు.

**నగరంలో ప్రశాంతత ఉన్నప్పుడే..**

ఇక నుంచి సివిల్ పోలీసులతో కలిసి ఏఆర్ పోలీసులు పనిచేయాలని సీపీ సూచించారు. చాలా సహనంతో, వివిధ వర్గాల ప్రజల మధ్య పనిచేయాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ రాజధాని కావడంతో శాంతి భద్రతలను కాపాడుకోవడం మనందరి ముఖ్య కర్తవ్యమన్నారు. ఇది కేవలం అటాచ్‌మెంట్ మాత్రమేనని, వారికి సీనియార్టీ లేదా విభాగ మార్పిడి హక్కులు ఉండవని, పోలీస్‌స్టేషన్లలో పెట్రోలింగ్, ప్రాథమిక విధులు నిర్వహించే సిబ్బంది సివిల్ పోలీసుల కొరతను అధిగమించడానికి ఈ విధంగా అటాచ్‌మెంట్ చేస్తున్నామన్నారు. నగరంలో ప్రశాంతత ఉన్నప్పుడే పెట్టుబడులు వచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, నగరానికి తద్వారా రాష్ట్రానికి మంచిపేరు వస్తుందన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి సప్లయర్ అరెస్ట్

## మరో ఇద్దరిపై కేసు నమోదు.. 62 కేజీల గంజాయి స్వాధీనం

**సైదాబాద్, జనవరి 19:** అంతర్రాష్ట్ర గంజాయి సరఫరా చేసే పాత నేరస్తుడిని అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి 62 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ సుభాష్ పాటిల్ అన్నారు. ఆదివారం సాయంత్రం సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్‌కు చెందిన రాజు జాట్ అలియాస్ రాజు ప్రస్తుతం రామగుండంలో స్థిరపడ్డాడు. స్థానికంగా ఐస్‌క్రీం వ్యాపారం చేస్తూనే మరో వైపు గుట్టుచప్పుడు కాకుండా గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్నాడు. గంజాయి ఆర్డర్లు ఇచ్చిన వారి కోసం రాజు ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ గ్రామానికి చెందిన సుభాష్ అనే వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి తన కస్టమర్లకు అందిస్తున్నాడు. మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన కస్టమర్ పురుషోత్తం ఆర్డర్ నిమిత్తం రాజు ఒడిశాకు వెళ్లి సుభాష్ వద్ద 62 కేజీల గంజాయి తీసుకొచ్చాడు. శనివారం సాయంత్రం మహారాష్ట్రకు వెళ్లేందుకుగాను కాచిగూడ రైల్వేస్టేషన్‌కు పోవడానికి నల్గొండ చౌరస్తాలో ఆటో ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, చాదర్‌ఘాట్ పోలీసులు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, చాదర్‌ఘాట్ పోలీసులు పక్కా సమాచారంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తనిఖీ చేయగా.. 62 కేజీ గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనపర్చుకున్నారు. నిందితుడు పాత నేరస్తుడని, అతడిపై వైజాగ్‌లోని అనంతగిరి, ఖమ్మం జిల్లాలోని పాల్వంచ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదై, జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. ఈ సంఘటనలో ప్రమేయం ఉన్న ఒడిశాకు చెందిన సుభాష్, మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన పురుషోత్తంపై కేసు నమోదు చేశామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.15లక్షల 50వేల వరకు ఉంటుందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నామని తెలిపారు. మీడియా సమావేశంలో సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ ఆదే శ్రీనివాస్‌రావు, సౌత్‌ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ టి.స్వామి, ఏసీపీలు శ్యాంసుందర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబు, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ కె.రాఘవేందర్ పాల్గొన్నారు.